“ఫజ్ర్ యొక్క రెండు రకాతుల (సున్నతు) నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, (మొదటి రకాతులో) “ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్” సూరహ్’ను, (రెండవ రకాతులో) “ఖుల్ హువల్లాహు అహద్” సూరహ్’ను పఠించేవారు.”

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “ఫజ్ర్ యొక్క రెండు రకాతుల (సున్నతు) నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, (మొదటి రకాతులో) “ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్” సూరహ్’ను, (రెండవ రకాతులో) “ఖుల్ హువల్లాహు అహద్” సూరహ్’ను పఠించేవారు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఫజ్ర్ యొక్క రెండు రకాతుల రవాతిబ్ (స్వచ్ఛంద – సున్నత్) నమాజులో, మొదటి రకాతులో సూరహ్ అల్ ఫాతిహా పఠించిన తరువాత “ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్” సూరహ్’ను (సూరహ్ అల్-కాఫిరూన్), మరియు రెండవ రకాతులో సూరహ్ అల్ ఫాతిహా పఠించిన తరువాత “ఖుల్ హువల్లాహు అహద్” సూరహ్’ (సూరహ్ అల్-ఇఖ్లాస్) పఠించుటను ఎక్కువగా ఇష్టపడేవారు.

https://www.sunnah.global/hadeeth/te/show/11256